ప్రభాత
JAYABHERIDAILY.COM
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 11-12-2025
Medchal - Malkajgiri । Tuesday 11-12-2025
jayabherinews
సంపుటి : 02 । సంచిక : 195 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 195 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


# రూ.1000 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం



తెలంగాణ చైతన్యానికి ప్రతీక ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించాను. ఈ చదువుల వేదికను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పం తీసుకున్నా. మొదట రూ.1000 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. ప్రతి తెలంగాణ బిడ్డకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. యూనివర్సిటీ అభివృద్ధికి సంబంధించి మాస్టర్ ప్లాన్, డిజైన్ల పై విద్యార్థుల నుండి ఫీడ్ బ్యాక్ కోసం క్యూ ఆర్ కోడ్ ను విడుదల చేశాను.

2 లో




## అబద్ధాలు, అర్ధసత్యాల 'విజన్ లెస్' డాక్యుమెంట్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించింది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదని, భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో లాగా ఉందని హరీష్ రావు ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ వేదికగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో పరువు పోగొట్టుకుందని, ఇది అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందని ఆయన వ్యాఖ్యానించారు.విడుదల చేసిన విజన్ డాక్యుమెంట్ లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు అని హరీష్ రావు విమర్శించారు. విజన్ డాక్యుమెంట్ తయారీలో కమిట్ మెంట్ లేదని, దానికి శాంటిటీ లేదని ప్రశ్నించారు. ఇది అక్షరాలు, అంకెలు, రంగురంగుల పేజీలతో అర్ధం లేకుండా అల్లిన అబద్ధాలు,

...మిగతాది 2 లో

## 4,235 పంచాయతీలకు.. మరికాసేపట్లో తొలి విడత పోలింగ్





- ఎన్నికల ప్రచారం గడువు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది
- తమ అభ్యర్థుల గెలుపుకు వారి మద్దతుదారులు ఈ దిశగా ఇప్పటికే గ్రామాల్లో చర్చలు
- తొలి విడత పోలింగ్ జరిగే పంచాయతీల్లో పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు
- పోలింగ్ రోజే కౌంటింగ్

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10 :

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరుగుతున్న విషయం తెలిసిందే. తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం గడువు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. గత కొద్ది రోజులుగా పంచాయతీల్లో ప్రచారాన్ని హోరెత్తించిన నేతలు సైలెంట్ అయ్యారు. 11వ తేదీన తొలి విడత పోలింగ్ జరగనుండటంతో, ఈ రెండు రోజులు ఓటర్లను ప్రలోభపెట్టే వ్యూహాలకు పదును పెట్టే అవకాశం ఉంది. తమ అభ్యర్థుల గెలుపుకు వారి మద్దతుదారులు ఈ దిశగా ఇప్పటికే గ్రామాల్లో చర్చలు పెడుతున్నారు. గురువారం జరగనున్న పోలింగ్‌కు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో మొత్తం 189 మండలాలు, 4,235 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఎల్లుండి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పోలింగ్ కొనసాగుతుంది. ఈ పోలింగ్ ప్రక్రియ కోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.4,235 పంచాయతీల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఇందులో మొత్తం 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుష ఓటర్లు 27 లక్షల 41 వేల 70 మంది; మహిళా ఓటర్లు 28 లక్షల 78 వేల 159 మంది; ఇతర ఓటర్లు 201 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

### పోలింగ్ రోజే కౌంటింగ్

తొలి విడతలో 395 గ్రామ పంచాయతీలకు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ తేదీన పోలింగ్ మధ్యాహ్నంతో ముగియనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం నుండి ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం విజేతల పేర్లను ప్రకటిస్తారు. తొలి విడత పోలింగ్ జరిగే పంచాయతీల్లో పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, నేటి సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి (గురువారం) సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నారు.



## విద్యుత్ ఛార్జీలు పెంచం

- సీఎం చంద్రబాబు

జయభేరి, విజయవాడ, డిసెంబర్ 10:

ప్రజలు మెచ్చే సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, ప్రతి విభాగం పనిచేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం అవసరమైతే ప్రభుత్వ బిజినెస్ రూల్స్‌ను సవరించడానికి కూడా వెనుకాడొద్దని సూచించారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో ఆయన ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారురాష్ట్ర ఆర్థిక వృద్ధి, సూపర్ సిక్స్ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు త్రైమాసికాల ఫలితాలను విశ్లేషించి, రాబోయే త్రైమాసికాలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రజల పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే పరిస్థితి ఉండకూడదు, ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరాలి. ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా

...మిగతాది 2 లో



## షారుఖ్ ఖాన్ కు న్యూయార్క్ టైమ్స్ స్టైలిష్ అవార్డు

జయభేరి, న్యూ ఢిల్లీ, డిసెంబర్ 10:

;బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నాడు. ఇప్పటికే నేషనల్ అవార్డుతో పాటు మెట్ గాలాలో సందడి చేసిన మొట్టమొదటి భారతీయ నటుడిగా రికార్డు అందుకున్న షారుఖ్ తాజాగా మరో రికార్డును అందుకున్నాడు. ప్రతిష్టాత్మక 'ది న్యూయార్క్ టైమ్స్' విడుదల చేసిన 2025 సంవత్సరపు 67 మంది అత్యంత స్టైలిష్ వ్యక్తుల జాబితాలో షారుఖ్ చోటు దక్కించుకున్నారు. ఈ జాబితాలో స్థానం సంపాదించిన ఏకైక భారతీయుడిగా షారుఖ్ ఖాన్ నిలవడం విశేషం.ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన మెట్ గాలా

...మిగతాది 2 లో

## అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

- 3.3 కేజీల గంజాయి స్వాధీనం
- ముఠాలోని 10 మందిపై కేసు నమోదు

జయభేరి, హైదరాబాద్ :

ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్టునీడన ఇక్కడే కలిశాం అన్నట్లుగా.. వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి పేరున హైదరాబాద్‌కు వచ్చి గంజాయి అమ్మకాల ముఠాగా ఏర్పడి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్న గంజాయి అమ్మకాలను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్‌టీమ్ రట్టు చేసింది. వివరాల్లోకి వెళితే.. నిత్యవసర సరుకులను ఇంటింటికి చేరవేసే బింకిట్ డెలీవరీ బాయ్స్ గా ఉద్యోగం చేస్తూ మరో పక్కా అవసరమున్న వారికి గంజాయి రవాణ చేస్తు

...మిగతాది 2 లో





## తెలంగాణపై చలి పంజా..

- గజ గజా వణుకిపోతోన్న రాష్ట్రం
- ఈ నెల 16 వరకు రాష్ట్రంలో తీవ్ర చలి.. వాతావరణ శాఖ

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10 :

తెలంగాణపై చలి పంజా విసురుతోంది. దీంతో రాష్ట్రమంతా గజ గజా వణుకిపోతోంది. ఈ నెల 16 వరకు రాష్ట్రంలో తీవ్ర చలి వాతావరణం ఉండనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాత్రి, ఉదయం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోనున్నాయి. దీని ప్రభావం రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉదయం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 6 నుండి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణపై చలి పంజా..

నమోదవుతాయని అంచనా. ప్రత్యేకించి డిసెంబర్ 10, 11, 12, 13 తేదీల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉత్తర తెలంగాణతో పాటు కొన్ని దక్షిణ తెలంగాణ జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధి కంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో పెరగనున్న చలి తీవ్రత హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా. హైదరాబాద్ వాసులు కూడా చలిగాలుల ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం శ్రేయస్కర మని చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హెచ్చరిం చారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచం

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఇకపై డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్ గవర్నెన్స్) దిశగా ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు.గత పాలకుల నిర్వాకం వల్ల 'ఏపీ బ్రాండ్' దెబ్బతిందని, అభివృద్ధి ఆగిపోయి, రాష్ట్రం అప్పుల పాలైందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత ప్రభుత్వ విధానాలతో కేంద్రం ఏకంగా నిబంధనలనే మార్చేసింది. ఆగిపోయిన కేంద్ర పథకాలను తిరిగి పునరుద్ధరించాం. ఇప్పుడు రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, భారీ పెట్టుబడులకు మైక్రోసాఫ్ట్ సంసిద్ధత వంటి పరిణామాలతో ఏపీ నాలెడ్జ్ ఎకానమీగా మారుతోందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ ఛార్జీలపై సీఎం కీలక ప్రకటన చేశారు. ప్రజలపై భారం మోపే ప్రసక్తే లేదని, విద్యుత్ ఛార్జీలు పెంచడం లేదని తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.92కి తగ్గించామని, రాబోయే ఐదేళ్లలో దీన్ని రూ.4కి తగ్గించడమే లక్ష్యమని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు.

## అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

సొమ్ము చేసుకోవడం చేస్తున్న అంతరాష్ట్ర గంజాయి అమ్మకం ముఠాను ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి టీమ్ బుధవారం పట్టుకున్నారు. ఒరిస్సా, ఖమ్మం, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు పది మంది ఉపాధి కోసం వచ్చారు. వీరంత కలిసి హోటల్, సర్వీస్ అపార్ట్‌మెంట్‌ల్లో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరి మధ్యం పరిచయం ఏర్పడిరది. అందరికి గంజాయి అలవాటు ఉంది. గంజాయి అమ్మకందార్ల వద్ద గంజాయి కొనుగోలు చేసుకొని సేవించే వారు. ఇలా మనం కొనుగోలు చేయడం కన్నా అందరం కలిసి గంజాయిని తెప్పించుకొని అమ్మకాలు చేపడుతామని ప్రయత్నాలు మొదలేట్టారు. బీదర్, ఒరిస్సా నుంచి గంజాయి తక్కువ ధరలకు గంజాయిని కొనుగోలు చేసుకొని తీసుక వచ్చి మాదాపూర్, బంజారా హీల్స్, మరికొన్ని ప్రాంతాల్లో గంజాయి అమ్మకాలు సాగిస్తు వచ్చిన లాభాలను పంచు కుంటున్నారు. గంజాయి అమ్మకందార్లుగా చెలమణి అవుతే కష్టమని భావించిన వీరంతా డెలివరీ బాయ్స్‌గాను, హోటళ్లలో పని చేస్తూ వెనుక నుంచి గంజాయి అమ్మకాలు చేపడుతున్న వీరిని బుధవారం ఎక్సైజ్ ఎస్టీఎఫ్ ఏ టీమ్ పట్టుకుంది. నిందితుల వద్ద నుంచి 3.3 కేజీల గంజాయితోపాటు 6 సెల్‌ఫోన్లను, రెండు టూవీలర్స్‌ను సీజ్ చేశారు. వీరంతా బంజారాహీల్స్‌లోని ఎస్ఎస్ కాంప్లెక్స్ సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. శ్రీకాంత్ (కర్ణాటక), కిశోర్ (మణికొండ), ఉమేష్ కుమార్ (ఒరిస్సా), సయ్యద్ అన్వర్ (ఖమ్మం), సింహచలరావు (ఒరిస్సా), అమర్ (కర్ణాటక) జోయ అలీ (కర్ణాటక) మహ్మమద్ అలీ (కర్ణాటక) ఇర్ఫాన్ (కర్ణాటక), బాబుల్‌పురి (కర్ణాటక)లపై ఎస్టీఎఫ్ ఏ టీమ్ కేసు నమోదు చేశారు. వీరిలో పై అరుగురిని అరెస్టు చేశారు. మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు. గంజాయి నిందితులను బంజారాహీల్స్ ఎక్సైజ్ స్టేషల్ అప్పగించారు.

**డెలీవరి కంపెనీలకు ఎన్‌ఫోర్స్ మెంట్ నుంచి లేఖలు..**

డెలీవరీ బాయ్స్ ముసుగులో గంజాయి, డ్రగ్స్, గంజాయి అమ్మకాలు జరపడం నేరంగా పరిగణించబడుతుందని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అన్నారు. ఎస్టీఎఫ్ ఏ టీమ్ అంజిరెడ్డి సిబ్బందిని నిత్యవసర సరుకులను ఇంటింటికి సరఫరా చేసే బాయ్స్ గంజాయి అమ్మకాలు చేపట్టడాన్ని బయట పెట్టిన ఈ టీమ్ డైరెక్టర్ అభినిందించారు. బ్లింకిట్ సరుకుల డెలీవరీ కంపెనీతోపాటు ఇతర పదార్థాలను సరఫరా చేసే కంపెనీలకు కూడ లేఖలు రాయాలని ఎక్సైజ్ అధికారులను అదేశించారు. చేస్తున్న వృత్తి ముసుగులో గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై నిఘా పెట్టాలని డైరక్టర్ కోరారు. డెలీవరీ కంపెనీలు వారి సర్వీస్ బాయ్స్ వద్ద గంజాయి, డ్రగ్స్ లభిస్తే చాల కఠినంగా నిర్ణయాలు ఉంటాయని డైరెక్టర్ అన్నారు.

## షారుఖ్ ఖాన్ కు న్యూయార్క్ టైమ్స్ స్టైలిష్ అవార్డు

ఈవెంట్‌కు తొలిసారిగా హాజరైనందుకుగాను షారుఖ్ ఖాన్‌కు ఈ అరుదైన గౌరవం లభించింది. ఈ ఫ్యాషన్ ఈవెంట్‌లో ఆయన ప్రముఖ భారతీయ డిజైనర్ సబ్యసాచి ముఖర్జీ ప్రత్యేకంగా రూపొందించిన నలుపు రంగు దుస్తుల్లో కనిపించారు. నలుపు రంగు కోట్, ప్యాంట్ ధరించిన షారుఖ్, తన మెడలో 'K' (కే) అక్షరం ఆకారంలో వజ్రాలు పొదిగిన పెండెంట్‌ను ధరించడం హైలైట్‌గా నిలిచింది. ఈ లుక్ ప్రపంచవ్యాప్తంగా ఫ్యాషన్ వర్గాల దృష్టిని ఆకర్షించింది. 'ది న్యూయార్క్ టైమ్స్' షారుఖ్ ఖాన్‌ను బాలీవుడ్‌లోని అతిపెద్ద స్టార్ అలాగే ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ నటులలో ఒకరుగా పేర్కొంది.ఈ జాబితాలో షారుఖ్ ఖాన్‌తో పాటు జెన్నిఫర్ లారెన్స్, సబ్రినా కార్పెంటర్, డోచి, నికోల్ షెర్జింగర్ వంటి అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు ఉన్నారు. సినిమాల విషయానికి వస్తే.. షారుఖ్ ఖాన్ ప్రస్తుతం త్వరలో రాబోయే భారీ యాక్షన్ చిత్రం 'కింగ్' కోసం సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్‌తో పాటు ఆయన కుమార్తె సుహానా ఖాన్ మరియు స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే కూడా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, మార్ఫ్లిక్స్ పిక్చర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

## సికింద్రాబాద్‌లో దారుణం.. 13 ఏళ్ల బాలికపై నలుగు యువకులు సామూహిక అత్యాచారం

✍ జయభేరి, హైదరాబాద్ డిసెంబర్ 10:

సికింద్రాబాద్‌లో దారుణం జరిగింది. 13 ఏళ్ల బాలికపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు ఓ లాడ్జిలో బాలికతో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరి వయస్సు 19 ఏళ్ల చొప్పున, మరో ఇద్దరి వయస్సు 17 ఏళ్ల చొప్పున ఉందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బాలిక ఈ నెల 4వ తేదీన అదృశ్యమైంది. దాంతో తమ కూతురు (13) కనిపించడం లేదని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్ పరిధిలోని ఒక లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి నిందితులను అరెస్ట్ చేశారు. బాలిక ఈ నెల 8న సికింద్రాబాద్ బస్టాండ్ పరిసరాల్లో సంచరిస్తుండగా.. నిందితులు ఆమెకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ విషయం వెల్లడైంది. నిందితులపై పోక్సో కేసు నమోదు చేసినట్లు పోలీసుల తెలిపారు.

# రూ.1000 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం

- 108 సంవత్సరాల చరిత్ర కలిగి దేశంలోనే అత్యంత పురాతన యూనివర్సిటీల్లో 7వ స్థానం
- దక్షిణ భారత దేశంలో 3వ ప్రాధాన్యత కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అలనాటి స్ఫూర్తితో భవిష్యత్తుకు ప్రణాళికలు
- 30- 40 ఏళ్లుగా రగిలిన వర్గీకరణ అంశం దళిత బిడ్డల మధ్య విభజన రేఖను గీసింది
- గడిచిన వందేళ్లుగా ఈ దేశంలో బలహీన వర్గాల లెక్కలు లేవు
- ప్రతి బడిలో వినిపించాల్సిన 'జయ జయహే తెలంగాణ..' గీతం
- దళితులు, ఆదివాసీలు, గిరిజనులు. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదిస్తేనే ఈ స్థాయిలో ఉన్నా
- గుండె నిండా అభిమానంతో యూనివర్సిటీకి వచ్చా




✍ జయభేరి, హైదరాబాద్ :

ఉద్యమ కాలంలో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు ఆకాంక్షించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చారిత్రాత్మక ఉస్మానియా యూనివర్సిటీకి గత వైభవం తీసుకురావడంతో పాటు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని చెప్పారు.

ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి వెయ్యి కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వులను విడుదల చేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సిద్ధం చేసిన మాస్టర్ ప్లాన్, డిజైన్లను విద్యార్థుల సూచనల కోసం రూపొందించిన క్యూఆర్ కోడ్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 108 సంవత్సరాల చరిత్ర కలిగి దేశంలోనే అత్యంత పురాతన యూనివర్సిటీల్లో 7వ స్థానం, దక్షిణ భారత దేశంలో 3వ ప్రాధాన్యత కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ అలనాటి స్ఫూర్తితో భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకునే క్రమంలో అందరినీ కలవాలని వచ్చానని చెప్పారు.

"గుండె నిండా అభిమానంతో యూనివర్సిటీకి వచ్చా. ఆర్ట్స్ కాలేజీ ముందు నిలబడి విశ్వవిద్యాలయ అభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికలు రచించడానికి వచ్చాను. ఈ విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఇక్కడికి వచ్చా. సమాజానికి ఏ సమస్య వచ్చినా యూనివర్సిటీ విద్యార్థులు కదలడం వల్లే ఆ సమస్యకు పరిష్కారం లభించింది.

అందులో తెలంగాణ ఉద్యమం కూడా. ఉద్యమాలతో విద్యార్థులు ఏమీ ఆశించలేదు. వారు స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కావాలని అడిగారు. యూనివర్సిటీని కాలగర్భంలో కలపడానికి కొందరు కుట్రలు పన్నారు. ఉస్మానియా ప్రపంచానికి దిక్సూచిలా గొప్పగా ఎదగాలన్నది నా సంకల్పం. విద్య ఒక్కటే అందరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది. వెనుకబాటు నుంచి బయటపడేస్తుంది. ఆత్మగౌరవం పెరుగుతుంది. తల్లిదండ్రుల్లో ఆనందం నింపుతుంది. చదువుకుని భవిష్యత్తును నిర్మించుకోవాలి. సమస్యలొచ్చినప్పుడు నిటారుగా నిలబడి కొట్లాడండి. ప్రపంచాన్ని నడిపించగలరని నిరూపించాలి. నిబద్ధతతో కృషి చేయండి. ఇక్కడున్న వారిలోనే రేపు ఇలాంటి వేదిక నుంచి మాట్లాడే అవకాశం రావొచ్చు. మీలో కొందరు నాయకులై రాష్ట్రాన్ని పాలించాలని కోరుకుంటున్నా.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినట్టు అభివృద్ధి అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. నిజమైన సంక్షేమం పేద వాడికి చేరాలి. సామాజిక సమస్యలపై శాశ్వత పరిష్కారం కావాలని మేం ప్రయత్నిస్తున్నాం. ప్రతి బడిలో వినిపించాల్సిన 'జయ జయహే తెలంగాణ..' గీతం గత పదేళ్లుగా తొక్కి పెడితే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని రాష్ట్ర గీతంగా మార్చాం. బహుజనుల తెలంగాణ తల్లిని ఆవిష్కరించాం. 30, 40 ఏళ్లుగా రగిలిన వర్గీకరణ అంశం దళిత బిడ్డల మధ్య విభజన రేఖను గీసింది. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు.

ఈ సామాజిక సమస్యను పరిష్కరించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ. గడిచిన వందేళ్లుగా ఈ దేశంలో బలహీన వర్గాల లెక్కలు లేవు. ప్రభుత్వం ఆలోచన చేసి సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ కుల రాజకీయ గణన పూర్తి చేశాం. తద్వారా కేంద్రంపై ఒత్తిడి పెరిగి 2026 లో చేపట్టే జన గణనలో ఆ అంశాన్ని చేర్చారు. దళితులు, ఆదివాసీలు, గిరిజనులు. బడుగు బలహీన వర్గాలు, రైతులు, మహిళలు నిండుమనసుతో ఆశీర్వదిస్తేనే ఈ స్థాయిలో ఉన్నా. ఇలాంటి అవకాశం ఏ ఒక్కరికో వస్తుంది. అందుకే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా ఏదైనా చేయాలన్న సంకల్పం నాలో ఉంది. మనకు విద్య అందుబాటులో ఉంది కానీ నాణ్యమైన విద్య అందకపోవడమే సమస్య. నైపుణ్యం కలిగిన విద్యను అందించాల్సిన అవసరం ఉంది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేరుతో వేర్వేరుగా పాఠశాల నిర్వహణ వల్ల వివక్ష ఎలా రూపుమాపగలం. అందుకే ఆలోచన చేసి విద్యార్థులంతా ఒకే క్యాంపస్ లో చదువుకోవాలన్న లక్ష్యంగా మహాత్మా గాంధీ స్ఫూర్తితో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ చేపట్టాం. విద్య కోసం పెట్టే ఖర్చు భవిష్యత్తరాల కోసం పెట్టుబడిగా చూస్తున్నాం. పిల్లల్లో నైపుణ్యాన్ని వెలికి తీయాల్సిన అవసరం ఉంది. పరిశోధనల్లో ఇబ్బంది పడొద్దు. ప్రపంచంతో పోటీ పడాలి. ఆత్మస్థయిర్యం కోల్పోవద్దు. నాలెడ్జ్ వేరు, కమ్యునికేషన్ వేరు. నాలెడ్జ్, కమిట్మెంట్, కన్విక్షన్ దేశంలో ఏ స్థాయికి ఎదగడానికైనా ఉపయోగపడుతుంది. యూనివర్సిటీలో నియామకాలు, నిర్ణయాల్లో ఎవరి పైరవీలు ఉండవు. రాజకీయ జోక్యం ఉండదు. పైరవీ చేసే వారి ఉద్యోగం తీసేద్దాం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోండి. పిల్లల జీవితంతో ఆటలాడే హక్కు ఎవరికీ లేదు. కావలసిన సహకారం అందించే బాధ్యత మాది" అని చెప్పారు.

## అబద్ధాలు, అర్ధసత్యాల 'విజన్ లెస్' డాక్యుమెంట్

అర్ధసత్యాల 'విజన్ లెస్' డాక్యుమెంట్ అని కొట్టిపారేశారు. ఈ గ్లోబల్ సమ్మిట్, రెండేళ్ల పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి రేవంత్ రెడ్డి చేసిన పీఆర్ స్టంట్ మాత్రమే అని ఆయన ఆరోపించారు. గ్లోబల్ సమ్మిట్ అని మూడు నెలల నుంచి ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, 18 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 5 వేల మంది విదేశీ ప్రతినిధులు వస్తారని చెప్పిందని, మంత్రులు స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికలు అందించినా కనీసం ఒక్క ముఖ్యమంత్రి రాలేదని, 5 వేల మంది విదేశీ రిప్రెజెంటేటివ్స్ రాలేదని అన్నారు. ముఖ్యమంత్రి భాగస్వామి డీకే శివకుమార్ తప్ప, చివరకు ఏఐసీసీ నేతలు, కాంగ్రెస్ ఎంపీలు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని, ఇది గ్లోబల్ సమ్మిట్ కాదు లోకల్ సమ్మిట్.. అట్టర్ ఫ్లాప్ పొలిటికల్ షో అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఆఖరుకు ఎంబీఏ విద్యార్థులను, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు కోట్ వేసి తెచ్చి కూర్చోబెట్టారని విమర్శించారు.ఫార్మా సిటీ భూముల్లో ఫ్యూచర్ సిటీ అని, ఆ ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల కోసం గ్లోబల్ సమ్మిట్ అని రేవంత్ రెడ్డి ఒక అందమైన కట్టుకథ అల్లి, బయోస్కోప్ సినిమా చూపించారని హరీష్ రావు ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే భూముల స్కాం, పవర్ స్కాం, లిక్కర్ స్కాం అయ్యిందని, ఇప్పుడు రియల్ ఎస్టేట్ స్కాం మొదలుపెట్టారని అన్నారు. రేవంతు గ్లోబల్ సమ్మిట్ పెట్టింది ఫోర్త్ సిటీ వైపు రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కోసమే కానీ, పెట్టుబడుల కోసం కాదని అందరికీ అర్థమైందని పేర్కొన్నారు. ఫార్మా సిటీ పక్క భూములను ముందే బినామీలతో కొనిపించి, లే అవుట్లు చేసి రెడీగా పెట్టుకున్నారని, ఇప్పుడు అక్కడ గ్లోబల్ సమ్మిట్ అని పెట్టి, ఆ భూములను తెగ నమ్మడానికి ప్లాన్ వేశారని, గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారని హరీష్ రావు విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు, గతంలో నిర్వహించిన సమ్మిట్‌ల గురించి హరీష్ రావు ప్రస్తావించారు. 2024 జనవరిలో దావోస్ సమావేశానికి వెళ్లి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు, 2,500 ఉద్యోగాలు వస్తాయని చెప్పారని, 2024 సెప్టెంబర్‌లో ఏఐ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించి 100 దేశాల కంపెనీలు, 20 ఒప్పందాలు అన్నారని, జనవరి 2025లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం లో లక్షా డెబ్బై ఎనిమిది వేల కోట్ల (1.78 లక్షల కోట్లు) పెట్టుబడుల ఒప్పందాలు, 49,550 ఉద్యోగాలు ప్రకటించారని గుర్తు చేశారు.దావోస్, అమెరికా, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, సింగపూర్, జపాన్ పర్యటనల ద్వారా తెచ్చిన ఆ పెట్టుబడులు ఏమయ్యాయి? ఆ ఉద్యోగాలు ఎక్కడ వచ్చాయి? అని హరీష్ రావు ప్రశ్నించారు. నిన్న, మొన్న జరిగిన సమ్మిట్‌లో ఏకంగా 5 లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు, వేల సంఖ్యలో ఉద్యోగాలు అంటున్నారని, దీనిపై బహిరంగ సవాల్ విసిరారు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి? అనే దానిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.202526 బడ్జెట్ ప్రసంగంలో మెగా మాస్టర్ ప్లాన్ 2050 పేరుతో పారిశ్రామిక వికేంద్రీకరణ జరిపి తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చేస్తామని అన్నారని, కానీ ఇప్పుడేమో ఫ్యూచర్ సిటీ పేరిట ఒకే ప్రాంతంలో పరిశ్రమల కేంద్రీకరణ చేయాలని చూస్తున్నారని హరీష్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి చెత్త విధానాలను చూసి ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయని, ఫ్యూచర్ సిటీ అని ఫార్మాసిటీని బొంద పెట్టినందుకే సిగాచి ఇండస్ట్రీస్, విరూపాక్ష ఆర్గానిక్స్ వంటి హైదరాబాద్ బేస్డ్ ఫార్మా కంపెనీలు ఆంధ్రకు తరలివెళ్లి, కర్నూల్ జిల్లాలోని ఓర్వకల్ ఇండస్ట్రియల్ పార్క్ లో రూ. 2,315 కోట్ల పెట్టుబడులు పెట్టి, 3,000 ఉద్యోగాలు ఇచ్చే ప్రణాళికలు రూపొందించాయని ఆయన పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ జరుగుతుంటే హైదరాబాద్‌లో నడి రోడ్డుపై మర్డర్లు జరుగుతున్నాయని, 'తెలంగాణ అంటే బిజినెస్' అంటూ దిగజారుడు నిర్వచనాలు ఇచ్చే ముఖ్యమంత్రికి తెలంగాణ ప్రజలు, రైతుల కష్టాలు కనిపించవా అని ప్రశ్నించారు. అంబానీలు, ఆదానీలు దేశాన్ని దోచుకుంటున్నారని రాహుల్ గాంధీ చెబుతుంటే, ఆయన దగ్గర ఉద్యోగం చేస్తున్నానని చెప్పుకునే రేవంత్ రెడ్డి మాత్రం అంబానీ, ఆదానీలకు తెలంగాణను అమ్మేస్తున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. గ్లోబల్ సమ్మిట్ లో ఎంఓయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు లేవన్నారు.సమ్మిట్ ప్రారంభ కార్యక్రమంలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ మరియు ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు చేసిన వ్యాఖ్యలను హరీష్‌రావు ప్రస్తావించారు. రేవంత్ రెడ్డి సమక్షంలోనే టోనీ బ్లెయిర్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన రికార్డు స్థాయి తెలంగాణ అభివృద్ధి గురించి, తెలంగాణ ఒక మోడల్ అని పొగిడారని గుర్తు చేశారు. అదే వేదిక నుండి దువ్వూరి సుబ్బారావు కూడా కేసీఆర్ పాలనలో వృద్ధిరేటులో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని ప్రశంసించారని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలన గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని, తన చెత్త విధానాలు, చిల్లర చేష్టలు, వాటాలు, కమీషన్ల కోసం కేసీఆర్ చేసిన అభివృద్ధిని నాశనం చేయొద్దని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి చేతనైతే ఆ అభివృద్ధిని కొనసాగించి చూపాలని డిమాండ్ చేశారు.

## డ్రోన్ సిటీలో అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి



- గూగుల్ సీఈఓను కోరిన నారా లోకేష్

✍ జయభేరి, న్యూయార్క్, డిసెంబర్ 10:

అమెరికా పర్యటనలో భాగంగా ఏపీ మంత్రి నారా లోకేష్ గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తో భేటీ అయ్యారు. డ్రోన్ సిటీలో అసెంబ్లింగ్ యూనిట్ పై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖల మంత్రి మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన నాలుగో రోజున కీలక సమావేశాలలో పాల్గొన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆయన గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో గూగుల్ ఏర్పాటు చేయనున్న ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై లోకేశ్ సమీక్షించారు. ఏపీలో డ్రోన్ సిటీలో అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని సుందర్ పిచాయ్‌ను మంత్రి లోకేష్ కోరారు.అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన నాలుగోరోజు కొనసాగుతోంది. తన పర్యటనలో భాగంగా ఆయన ఇంటెల్ ఐటీ సీటీవో శేష కృష్ణ పురతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఏపీలో ఇంటెల్ ఏటీఎంపీ యూనిట్ ఏర్పాటు చేయాలని లోకేశ్ కోరారు. రాజధాని అమరావతిలో ఇంటెల్ ఏఐ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేసే దిశగా ప్లాన్ చేయాలని కోరారు. అనంతరం, ఎన్ విడియా ప్రతినిధి రాజ్‌మిర్ పురితోనూ మంత్రి లోకేశ్ భేటీ అయి... రాష్ట్రంలో ఎన్ విడియా స్మార్ట్ ఫ్యాక్టరీ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించాలని, భాగస్వామ్య సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారుఅడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో మంత్రి లోకేశ్ సమావేశమై, ఏపీలో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఆ తర్వాత, జూమ్ ప్రెసిడెంట్ శంకరలింగంతోనూ లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో జూమ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. నారా లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆ సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ తో పాటు థామస్ కురియన్, బికాష్ కోలే లను కలుసుకున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న $15 బిలియన్ల విలువైన ఏఐ డేటా సెంటర్ పెట్టుబడి పెడుతున్నందుకు నా తరపున గూగుల్‌కు ధన్యవాదాలు తెలిపాను. ఇది అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది డేటా సెంటర్ ప్రాజెక్టు పనుల పురోగతిని సమీక్షించి, నిర్మాణ సమయాన్ని మరింత వేగవంతం చేసే పనులు, మార్గాలపై మేం చర్చించాము. ఆంధ్రప్రదేశ్‌లో రాబోతున్న డ్రోన్ సిటీలో డ్రోన్ అసెంబ్లీ, కాలిబ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే రాష్ట్రంలో సర్వర్ల తయారీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని గూగుల్‌ను ఆహ్వానించాను.

# పైలాకి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు

- **ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్**

**జయభేరి, పరవాడ:**



పరవాడ గ్రామంలో పరవాడ మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు 21వ వర్ధంతి సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి పైలా అప్పలనాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ పరవాడ మాజీ ఎమ్మెల్యే పైల అప్పలనాయుడు 21వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైనటువంటి నివాళులర్పించే కార్యక్రమానికి వారి కుమారులు వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల మరియు పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు, పరవాడ మాజీ సర్పంచ్ పైల అప్పారావు ఆహ్వానం మేరకు విచ్చేసి కార్యక్రమం లో భాగస్వాములై వారి కుటుంబ సభ్యులు వారి శ్రేయోభిలాషులు వారి అభిమానులు తో కలిసి పాల్గొనడం జరిగిందని తెలిపారు. పరవాడ నియోజకవర్గ అభివృద్ధికి పైల చేసినటువంటి కృషి ఎంతగానో కొనియాడాల్సిన అవసరం ఎంతో ఉందని ముఖ్యంగా వారి కుటుంబంతో మాకు ఉన్నటువంటి పరిచయాలు కానీ ఈ ప్రాంతం మీద వారు వేసినటువంటి అభివృద్ధికి ముద్ర కానీ రానున్న తరాలకు వారు చూపించినటువంటి మార్గాన్ని వారి ఆశయాలని ముందుకు తీసుకు వెళ్లడం కోసం ఎప్పటికప్పుడు వారిని స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించి, భావితరాలకు వివరించేటువంటి కార్యక్రమం ఇటువంటి సందర్భాలలో చేయడం ద్వారా ఈ ప్రాంతానికి చేసినటువంటి కృషి , ముఖ్యంగా వారి ఈ ప్రాంతానికి చేసినటువంటి గుర్తింపు ఇవన్నీ కూడా తప్పకుండా రానున్నటువంటి కాలంలో భావితరాలకు దిక్సూచిగా, ముఖ్యంగా సోదరులు పైల శ్రీనివాసరావు రాజకీయంగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో కానీ, పెందుర్తి నియోజకవర్గం లో కానీ తండ్రికి తగ్గ తనయుడు అన్నట్టుగా ముద్ర వేసుకొని అందరి నాయకత్వంలో వారు చేస్తున్నటువంటి కార్యక్రమాలు ఎప్పటినుండో గడిచిన 13,14 సంవత్సరాలుగా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి వారు చేసినటువంటి కృషి , ఎప్పటికీ కూడా పార్టీ గుర్తు పెట్టుకుంటుందని, తప్పకుండా రానున్న కాలంలో మరింత గౌరవాన్ని వారి కుటుంబానికి ఇచ్చేటువంటి బాధ్యత కూడా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని వారు తెలిపారు. అనంతరం వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మండల పరిషత్ పాఠశాలలో, అంగన్వాడి కేంద్రాల్లో బ్రెడ్, పండ్లును పైల సాయి అప్పలనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి గండి రవి కుమార్ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైల పూడి భగవాన్ జైరామ్ , పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ,పరవాడ జడ్పిటిసి పిఎస్ రాజు , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ సర్పంచ్ చుక్క రామనాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు,బూస అప్పలరాజు, మండల ఉప అధ్యక్షులు పైల సత్యనారాయణ(బొబ్బిలి),పరవాడ సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు,గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్ములు, ఎంపీటీసీ వరలక్ష్మి ఎరుకు నాయుడు, మాజీ పి.ఏ. సి.ఎస్ చైర్మన్ బురద రాజు, బొంది అచ్చిబాబు, బొద్దపు చిన్నారావు, కుండ్రాపు తాతజి, మడక సూరిబాబు, కన్నూరు ఎంపీటీసీ గొల్లవిల్లి శ్రీను,వెన్నెల సింహాద్రి, కోరుకొండ రమణ, బండి ముత్యాలు,భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, మాజీ ఎంపీటీసీలు సుందరపు అప్పారావు, డెక్క శ్రీనివాసరావు, నాయుకులు పైల పోతు నాయుడు, పైల హరీష్, రెడ్డి శ్రీనివాసరావు,మండల ప్రధాన కార్యదర్శి పైల రాధకృష్ణ, ఆర్జిల్లి మసేను, పైల అప్పల నాయుడు, బండారు శ్రీనివాసరావు, చీపురుపల్లి శ్రీనివాసరావు, గండి మహేష్, గండి వాసు, పైల పైడం నాయుడు, కన్నూరు దిలీప్, పైల అప్పారావు, చీపురుపల్లి అప్పారావు, సురాడ తాతరావు, కుండ్రపు కృష్ణం నాయుడు, పైల అప్పల నాయుడు, వెన్నెల సింహాద్రి, పాసిల దివ్య, ఉమ మహేశ్వరి, వై.సి.పి ముఖ్య నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా..

- **ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**జయభేరి, కాప్రా :**



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో 1,38,6000/ లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని డివిజన్ అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 1. లక్ష్మీనగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ దగ్గర 6 లక్షలు, 2.ఇంద్రనగర్ ఫేజ్ 1 రోడ్ నెం 2 6లక్షల 20 వేలు, 3.క్రైస్ట్ గాస్పల్ చర్చ్ రాజీవ్ నగర్ 10 లక్షలు, 4.నవోదయ నగర్ మసీదు ఎదురు గల్లీ 6 లక్షలు, 5.మంగాపురం NCL అపార్ట్మెంట్ 10 లక్షలు, 6.మంగాపురం జగదీష్ అన్న గల్లీ 11 లక్షల 50 వేలు, 7.అన్నపూర్ణ టిఫిన్ సెంటర్ ఎదురు గల్లీ 17 లక్షలు, 8.వసంత రెడ్డి స్వీట్ హౌస్ గల్లీ 10 లక్షలు, 9.వెంకటేశ్వరనగర్ రేషన్ షాప్ గల్లీ 9 లక్షలు, 10.తిరుమలనగర్ ఎక్స్టెన్షన్ హనుమాన్ దేవాలయం ఎదురు గల్లీ 6 లక్షల 20 వేలు, 11.తిరుమలనగర్ రేషన్ షాప్ గల్లీ 16 లక్షల 50 వేలు, 12.కృష్ణా నగర్ రోడ్ నెంబర్ 3 వీరబ్రహ్మం గారి ఆలయం గల్లీ 14 లక్షలు, 13.NTR నగర్ పెట్రోల్ పంపు గల్లీ 10 లక్షలు, 14.నరసింహనగర్ ఎనుముల మహేష్ గల్లీ 6 లక్షల 20 వేలు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, మల్లారెడ్డి, ఇక్బాల్, అరిఫుద్దీన్, వీరభద్రరావు, మల్లేష్ గౌడ్, బోదాసు రవి, వెంకట్, మురళి, నరసింహ గౌడ్, కృష్ణ, చంద్రశేఖర్, రామకృష్ణ, చక్రవర్తి, దాసు, కిరణ్, శేఖర్ గౌడ్, శివ, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి, కాలనీవాసులు పాల్గొన్నారు.


# 11వ గ్రాడ్యుయేషన్ డే

**జయభేరి, దేవరకొండ :**



మునగల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ దేవరకొండ లో కళాశాల 11వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విశిష్ట అతిధి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ, నల్గొండ జి డాక్టర్ డా.జి. ఉపేందర్ రెడ్డి. 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన వివిధ సబ్జెక్టులలో వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా విద్యార్థులకు బంగారు పథకాలు మరియు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి వైపు నడిపిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమావత్ రవి ని అభినందిస్తూ అడ్మిషన్ పెంచడంలో చేసిన కృషిని కొనియాడుతూ ఇంకా మెరుగైన అభివృద్ధిని సాధించడం కొరకు తగిన సలహాలు సూచనలు అందించారు. అదేవిధంగా విద్యార్థులకు విద్య గురించి విద్య ఆవశ్యకత గురించి ఎంతో విలువైన సమాచారాన్ని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కొరకు అహర్నిశలు అందరము శ్రమిస్తున్నామని ఇంకా మెరుగైన ఫలితాల కోసం మరింతగా శ్రమిస్తూ ముందుకు సాగుతామని పేర్కొంటూ బంగారు పతకాల ప్రధానోత్సవ కార్యక్రమానికి సహకరించిన కళాశాల CPDC సభ్యులకి, గోల్డ్ మెడల్ సభ్యులకు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి కోటయ్య అకాడమిక్ కోఆర్డినేటర్ సి లింగమయ్య కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి లింగారెడ్డి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. పృథు ,గోల్డ్ మెడల్ సెక్రటరీ ఎం జె ఎఫ్ లయన్ ధనంజయ సముద్రాల, సిపిడిసి సెక్రెటరీ ఎంజె ఎఫ్ లయన్ డాక్టర్ పి జె శామ్సన్ , పూర్వ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ ఎంజె ఎఫ్ లయన్ గాజుల రాజేష్, పూర్వ విద్యార్థి సంఘం సెక్రటరీ కేతన బోయిన మల్లికార్జున్, లయన్ మోర భీష్మాచారి, ఇమ్మడి భద్రయ్య పొనుగోటి జనార్దన్ రావు రమావత్ శంకర్ రామవత్ శ్రీను కళాశాల అధ్యాపకులు అధ్యాపక ఇతరులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ఎమ్మెల్యే పైలాకు ఉత్తరాంధ్ర బీసీ నాయకులు కృష్ణం నాయుడు నివాళులు.

**జయభేరి, పరవాడ:**

పరవాడ మాజీ ఎమ్మెల్యే, ప్రజల మనిషి స్వర్గీయ పైల అప్పలనాయుడు 21వ వర్ధంతిలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద గల స్వర్గీయ పైలా కాంస్య విగ్రహానికి మండల వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు బండారు శ్రావణ్ మరియు పైలా మనవడు సాయి అప్పలనాయుడుతో కలిసి కృష్ణం నాయుడు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వర్గీయ పైలా కుటుంబంతో తన తండ్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వర్గీయ కూండ్రపు ఎర్ర ముత్యాలయ్యకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా పరవాడ ప్రాంతానికి స్వర్గీయ పైలా చేసిన సేవలు చిరస్మరణీయమని, విలువలు విశ్వసనీయతే తన నిజమైన ఆస్తిగా, ప్రజల మనిషిగా నేటికీ ప్రజల గుండెల్లో పైలా సజీవంగా ఉన్నారని కృష్ణం నాయుడు కొనియాడారు.

# గుడివాడలో కొడాలి నాని

**జయభేరి, విజయవాడ, డిసెంబర్ 10:**

సార్వత్రిక ఎన్నికల తర్వాత దాదాపు 18 నెలలుగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్న మాజీ మంత్రి, గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని తిరిగి క్రియాశీలకంగా మారారు. అనారోగ్యం, ఇతర కారణాలతో కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనని ఆయన, ఈరోజు గుడివాడలో వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ఉద్యమంలో ఆయన పాలుపంచుకున్నారు .ఈ సందర్భంగా గవర్నర్‌కు అందించే వినతిపత్రంపై కొడాలి నాని సంతకం చేశారు. అనంతరం, పార్టీ శ్రేణులు సేకరించిన వినతిపత్రాలను జిల్లా కమిటీకి అందించేందుకు ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. సుదీర్ఘ విరామం తర్వాత తమ నాయకుడిని చూసిన కార్యకర్తలు ఉత్సాహం ప్రదర్శించారు. కొడాలి నాని కూడా వారితో ఉత్సాహంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలన్న గొప్ప సంకల్పంతో మాజీ సీఎం జగన్ 17 మెడికల్ కళాశాలలను ప్రారంభించారని తెలిపారు. వైసీపీ హయాంలో ఐదు కాలేజీలు పూర్తయ్యాయని, మరో ఐదు తుది దశలో ఉన్నాయని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం దుర్మార్గపు చర్య అని ఆయన మండిపడ్డారు.ప్రజల నుంచి తమ ఉద్యమానికి మంచి స్పందన వస్తోందని, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సేకరించిన వినతిపత్రాలను త్వరలో గవర్నర్‌కు అందజేస్తామని కొడాలి నాని తెలిపారు



# శివ సాయి నగర్ లో పాడైన రోడ్ల స్థానంలో సిసి రోడ్ల నిర్మాణం కై చర్యలు

- **ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**జయభేరి, కుషాయిగూడ, డిసెంబర్ 10 :**

వర్షాలు, బాక్స్ డ్రైన్ నిర్మాణం మూలంగా పాడైన శివ సాయి నగర్ రోడ్ల స్థానంలో కొత్తగా సిసి రోడ్లు నిర్మించేలా చర్యలు చేపడతామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణం కారణంగా ట్రాఫిక్ ను కాలనీ గుండ మళ్లించడంతో విపరీతమైన వాహనాల తాకిడితో శివ సాయి నగర్ అంతర్గత రోడ్లు గుంతలు గుంతలుగా మారి పాడయినాయని వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలని కోరుతూ బుధవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, శివ సాయి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంపల్లి పద్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నేపథ్యంలో ఆయా కాలనీలలో పాడైన రోడ్ల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ సంక్షేమ సంఘం, సిసిఎస్ ప్రతినిధులు బర్ల రామచంద్రారెడ్డి, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, సారా అనిల్ ముదిరాజ్ , గంప కృష్ణ, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి,సాయిబాబా, బాలాజీ నాయక్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సామ్రాజ్యాన్ని స్థాపించాలి

- **పండుగ సాయన్న 135వ వర్ధంతి వేడుకలు**




**జయభేరి, దేవరకొండ :**

సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్. దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాటి తెలంగాణ దొరలను ఎదిరించి వాళ్లు దోచుకున్న ప్రజల సొమ్మును గుంజుకొచ్చి తిరిగి ప్రజలకు పంచిన బహుజన బంధు,తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న అని నేడు మనం చదువుతున్నది పాలకులు రాసింది నిజమైన చరిత్ర కాదు అగ్రకులాల అహంకారపు దురహంకారాలను తొక్కి వేసినటువంటి మహనీయుడు ఆదర్శంగా తీసుకొని బహుజన్లందరూ ఐక్యమై రాజ్యాధికారి కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ భాషా చౌహన్,ఎండి ఖాదర్ బాబా,మాకం చంద్రమౌళి,పెరికేటి శ్రీనివాస్ చారి,దామెర షాంసన్,భీమగోని శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- **చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే**



**జయభేరి, పరకాల, డిసెంబర్ 10:**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో విఫలమైందని, ఆ పార్టీ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. గ్రామంలో ఏనాడు జరగని అభివృద్ధి మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని గుర్తుచేశారు. గ్రామాలలో మనం చేసిన అభివృద్ధి కళ్ళముందు కనిపిస్తున్నది ప్రజలు గమనించాలి.కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు,నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 10:**

గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా మొదటి విడతలో యాదగిరిగుట్ట మండలంలోని 21గ్రామపంచాయతీ సర్పంచ్, 187 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. నేడు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీ ప్రాంగణంలో ఎన్నికల సామాగ్రిని అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నవీన్‌కుమార్, తహశీల్దార్ గణేష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికలలో అధికారులు అనుసరించవలసిన విధివిధానాల గురించి వారికి వివరంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ప్రిసెడింగ్,పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. యాదగిరిగుట్ట మండలంలోని మొత్తం 23 సర్పంచులకు రెండు గ్రామ పంచాయతీలో చిన్న గౌరాయపల్లి, మైలార్ గూడెం ఏకగ్రీవం కాగా, 198 మంది వార్డు సభ్యులకు 29 వార్డులలో ఏకగ్రీవమైనట్లు తెలిపారు. మిగిలిన 21 సర్పంచ్, 187 వార్డులకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలోని ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామగ్రి పంపిణీని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు చూడాలని, సమన్వయంతో పనిచేసి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులకు పలు సూచనలు,సలహాలు అందజేశారు.



# రూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో తానాం ఎంజెపి గర్ల్స్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ

- **కోకోలో ఫస్ట్ ప్లేస్ – కబడ్డీలో సెకండ్ ప్లేస్ – రిలేలో అదిరిపోయిన ప్రతిభ**



**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలంలోని లంకెలపాలెం జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఎన్టీపీసీ సింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన రూరల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌లో తానాం ఎంజెపి గర్ల్స్ స్కూల్ అండ్ కాలేజీ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో మెరిసి పలుకులలో బహుమతులు తమ ఖాతాలో వేసుకున్నారు. క్రీడల్లో భాగంగా జరిగిన కోకో గర్ల్స్ విభాగంలో ఫస్ట్ ప్లేస్లో వై లోహిత, కె మంజుశ్రీ, జి పూర్ణ, జె స్వాతి, జి మీనాక్షి, పి కావ్యవల్లి, కే లావణ్య, ఏ జ్ఞాన ప్రసోన. ఆర్ జ్యోతిర్మై, కబడ్డీ గర్ల్స్ విభాగంలో సెకండ్ ప్లేస్ లో బి సత్యవతి, బి రామ మోదమ్మ, వి రేణుక, పి రిషిత, పి కావ్యవల్లి, కే దివ్య, కే లావణ్య సాధించి అందరి ప్రశంసలు పొందారు. అలాగే 4×100 మీటర్ల రిలేలో ఫస్ట్ ప్లేస్, ఏ జ్ఞాన ప్రసోన, జి హేమవసంత, ఆర్, జ్యోతిర్మయి, కే లావణ్య, షాట్‌పుట్‌లో ఫస్ట్ ప్లేస్, కే దివ్య, 200 మీటర్ల రన్నింగ్‌లో సెకండ్ ప్లేస్ లో కే లావణ్య, లాంగ్ జంప్‌లో థర్డ్ ప్లేస్ లో ఈ జ్ఞాన ప్రసోన .సాధించి తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. విద్యార్థినుల విజయం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ సి హెచ్. రమా మోహిని హర్షం వ్యక్తం చేశారు. విజేతలను ప్రిన్సిపల్ రమా మోహిని, ఏటీపీ పి. చంద్రకళ, పి.ఇ.టి ఎస్. గౌరీ అభినందించారు.

# హక్కులు లేని మనిషి బానిసతో సమానం




**జయభేరి, పరవాడ:**

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బుధవారం గొర్లివానిపాలెం టిడికో,జెఎన్ఆర్ఎం కాలనీలో అఖిల భారత పంచతంత్ర మహిళా సంఘము ఆధ్వర్యంలో స్థానిక మహిళలలుచే ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యం మాట్లాడుతూ మనిషిస్వతంత్రంగా జీవించేందుకు హక్కులు అనివార్యమని, హక్కులు లేని మనిషి బానిసలా ఉన్నట్లేనని పేర్కొన్నారు.ప్రపంచంలోని ప్రతి వ్యక్తి వివక్ష లేకుండా సమాన హక్కులతో జీవించాలని ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న పారిస్‌లో సభ్య దేశాలంతా ఓ కీలక ఒప్పందంపై సంతకం చేసినట్లు గుర్తుచేశారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకొంటున్నారు అని తెలియజేశారు. మన దేశానికి చెందిన స్వాతంత్ర్యసమరయోధులు డాక్టర్ హన్సా జీవరాజ్ మెహతా సహా వివిధ దేశాల మేధావులు కలిసి మానవ హక్కుల సార్వజనీన ప్రకటనను రూపొందించారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఒక ముఖ్య అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని ఐక్యరాజ్యసమితి అమలు చేస్తుండగా, ఈ సంవత్సరం మానవ హక్కులు, మన రోజువారీ అవసరాలు అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఐధ్వ అనకాపల్లి జిల్లా అధ్యక్షరాలు పి మాణిక్యం,సరోజినీ,పుష్ప, పాల్గొన్నారు.

# మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కోసమే జిహెచ్ఎంసీని విస్తరణ

- **కొత్త జిహెచ్ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి**
- **జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి**
- **రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు**
- **ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత?**
- **అవి నమ్మదగిన సంస్థలేనా.. కాదా..? అనేది స్పష్టంగా చె ప్పాలి**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**జయభేరి, హైస్దరాబాద్ డిసెంబర్ 10:**



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ శివార్లలోని 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, కీలక గ్రామ పంచాయతీలను జోడించి జిహెచ్ఎంసీని విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ విస్తీర్ణం దాదాపు 2,000 చదరపు కిలోమీటర్లకు పెరిగి, మొత్తం 300 వార్డులుగా పునర్విభజన జరుగుతుందని,భారతీయ జనతా పార్టీ ఈ నిర్ణయాన్ని గతంలోనూ, ఇప్పటికీ స్పష్టంగా వ్యతిరేకిస్తోందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పష్టం చేసారు. పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ విస్తరణ వెనుక నిజమైన ఉద్దేశం ప్రజా ప్రయోజనం కాదురాజకీయ స్వలాభం, మజ్లిస్ పార్టీకి ప్రత్యేక ప్రయోజనం కల్పించడం కోసమేనని ఆరోపించారు.69 లక్షల ఓటర్లు ఉన్న జీహెచ్ఎంసీని అకస్మాత్తుగా కోటి 69 లక్షల జనాభా స్థాయికి తీసుకువచ్చి, హైదరాబాద్‌ను దేశంలోనే అతి పెద్ద నగరంగా మార్చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటిస్తోంది.కానీ నిజానికిఇప్పటికే జీహెచ్ఎంసీలోని అనేక వార్డుల్లో రోడ్లు సరిగా లేవు. సీవరేజ్ సిస్టమ్ లేదు. మౌలిక వసతులు సరిగ్గాలేవు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకముందే, విస్తరణ పేరిట మరిన్ని ప్రాంతాలను చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం అన్యాయం.ఇంతటితో ఆగకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను పెద్ద ఎత్తున ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా కన్వర్ట్ చేయాలనుకోవడం మరో పెద్ద అన్యాయం. దీనిపై బిజెపి ఇప్పటికే అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజల అభిప్రాయాలు వినాలని, హియరింగ్స్ నిర్వహించాలని, పబ్లిక్ డొమైన్‌లో పూర్తి వివరాలు ఉంచాలని డిమాండ్ చేశామన్నారు. కొత్త జిహెచ్ఎంసీ విస్తరణలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలపై పన్నులు పెరుగుతాయి. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సౌకర్యాలు కూడా సరిగ్గా లేవు. అంతేకాదు.. సామాన్య రైతుల భూములు ఇండస్ట్రియల్ ల్యాండ్‌గా మారే ప్రమాదం ఉందన్నారు. హైదరాబాద్ ఒక గొప్ప నగరంగా ఎదగడం అనేది గర్వకారణంగా భావిస్తాం. కానీ ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించకుండా, పబ్లిక్ డొమైన్‌లో వివరాలు షేర్ చేయకుండా ప్రభుత్వం ఈ జీహెచ్ఎంసీ విస్తరణ నిర్ణయం తీసుకోవడం పూర్తిగా తప్పుడు పద్ధతి. కొత్తగా ప్రతిపాదించిన 300 వార్డుల విభజనలో స్పష్టంగా రాజకీయ ప్రయోజనం దాగి ఉంది. విస్తరణను మూడు భాగాలుగా చేస్తూ.. ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు వచ్చేలా లైనప్ చేస్తూ.. రాజకీయ ప్రయోజనం కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా తెలుస్తోందన్నారు.కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడే ప్రాంతాల ప్రజలు ప్రస్తుతం చెల్లిస్తున్న పన్నులతో పోలిస్తే దాదాపు రెట్టింపు మేరకు పన్నులు చెల్లించాల్సిన పరిస్థితి వస్తోంది. రోడ్లు, నీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు సరిపోకపోయినా పన్నులు మాత్రం నగర స్థాయిలో చెల్లించే పరిస్థితికి తీసుకెళ్లడం అన్యాయం.గతంలో ముఖ్యమంత్రి డల్లాస్ కు వెళ్లి పెట్టుబుడులు తీసుకొస్తామని చెప్పారు. డల్లాస్ నుంచి పెట్టుబడులు రాలేదు కాని.. ఇక్కడి ప్రజలను ఇబ్బందిపెడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల నుంచి మున్సిపాలిటీల వరకు మొత్తం టాక్స్ స్ట్రక్చర్‌ను మార్చుతూ, ప్రజలపై భారాన్ని భారీగా పెంచడం, పారదర్శకత లేకుండా నిర్ణయాలను తీసుకోవడం ఇవన్నీ రాష్ట్రప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.ఈ సందర్భంగా.. హైదరాబాద్ ప్రజలకు మేం విజ్ఞప్తి చేస్తున్నాం..కొత్తగా జిహెచ్ఎంసీలో చేర్చబడుతున్న ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరూ వారం రోజుల్లో తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు తప్పనిసరిగా సమర్పించాలి. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ విస్తరణసాధారణ విస్తరణ కాదు. ఇది ప్రత్యేకంగా మజ్లిస్ పార్టీకి లబ్ధి చేకూర్చే కుట్ర. హైదరాబాద్ ప్రజలు ఈ రాజకీయ కుట్రను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా మజ్లిస్ కు రాజకీయ లబ్ధి చేకూర్చే మాదిరిగానే నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు అదే దారిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. మజ్లిస్ పార్టీ నాయకుల రాజకీయ భవిష్యత్తు బలపడేందుకు మాత్రమే తీసుకున్న నిర్ణయమిది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభల్లో మైబీ ముస్లిం అంటూ చేసిన వ్యాఖ్యల సంగతి అందరికీ తెలుసు. హైదరాబాద్‌ను మజ్లిస్ పార్టీ ఆధీనంలోకి నెట్టడం అన్యాయం.ఇది హిందూ-ముస్లిం సమస్య కాదు. ఇది పూర్తిగా అభివృద్ధి వర్సెస్ అవినీతిలోపభూయిష్ట పాలన మధ్య జరిగే పోరాటం. అందుకే నగర ప్రజలందరూ అభివృద్ధిని అడ్డుకునే శక్తులకు వ్యతిరేకంగా నిలబడాలి.అందుకే దీనిపై ప్రజలందరూ అభ్యంతరాలు వ్యక్తం చేయాలి. మొన్ననే రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్" పేరుతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఎప్పుడూ చెబుతారు.. దేశం ఎదగాలంటే, రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని. ఆ ఆలోచనతో బిజెపి నుంచి కేంద్రమంత్రులు కూడా ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.5,50,000 కోట్ల పెట్టుబడులపై తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఇందులో కంపెనీలను పరిశీలిస్తే డొల్ల కంపెనీలు కనపడుతున్నాయి.సర్కార్ వెల్లడించిన కంపెనీల జాబితా పరిశీలిస్తే వాటిలో చాలా సంస్థలకు దేశవ్యాప్తంగా ఎలాంటి గుర్తింపు లేదు. కొన్ని గతంలోనే బ్లాక్‌లిస్ట్ చేయబడిన కంపెనీలు. మరికొన్ని సంస్థలు తమకు ఉన్న మూలధనాన్ని కూడా సమర్థించుకోలేని స్థితిలో ఉన్నాయి.ఇలాంటి కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, గ్లోబల్ సమ్మిట్ ను అతిశయోక్తిగా చూపించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్య తప్ప మరొకటి కాదన్నారు.ఇంత భారీ సమ్మిట్ నిర్వహించి కూడా వాస్తవంగా ఎంత పెట్టుబడి వచ్చింది? ఏ కంపెనీ నిజంగా ఎంత ఇన్వెస్ట్ చేస్తోంది? ఆయా కంపెనీల చరిత్రను బయట పెట్టాలి. వీటిపట్ల ప్రభుత్వం నుంచి ఒక్క సరైన సమాధానం ఇవ్వడం లేదు. పారదర్శకత పూర్తిగా గల్లంతైంది.కాబట్టి, తెలంగాణ ప్రజలను మోసపర్చడానికి ప్రయత్నించవద్దు. ఎన్ని కంపెనీలతో అసలు ఒప్పందాలు జరిగాయి, వాటి విలువ ఎంత, అవి నమ్మదగిన సంస్థలేనా..కాదా..? అనేది రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి. గ్లోబల్ సమ్మిట్ అని పేరు పెట్టడం కాదు.. పెట్టుబడులు రావాలి. ప్రచార కార్యక్రమాలు కాదుప్రజలకు ప్రయోజనం చేకూరే నిజమైన అభివృద్ధి జరగాలి. మన విద్యార్థులకు, యువతకు ఉద్యోగాలు రావాలంటే నిజమైన కంపెనీలు, నమ్మదగిన పెట్టుబడులు అవసరం. కానీ ఇప్పుడు ప్రభుత్వం చేస్తున్న పని ఏమిటి? ఎక్కడో ఉన్న డొల్ల కంపెనీలతో, తనవాళ్లతో, బంధువులతో కలిసి ఒప్పందాలు కుదుర్చుకుని రూ. 5.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.భారతీయ జనతా పార్టీకి రాజకీయాలు ముఖ్యం కాదు ప్రజల అభివృద్ధి ముఖ్యం. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ పాజిటివ్ పాలిటిక్స్, ప్రగతిని తీసుకొచ్చే రాజకీయాలు మీదే నిలుస్తుంది. కానీ కాంగ్రెస్ మాత్రం... కమ్యూనల్, ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తూ, అభివృద్ధి నుండి దృష్టి మళ్లిస్తోంది.

# టీహబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 10:**

తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు.ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టిసారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.

# కండక్టర్ పై దాడి

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:**

జిల్లా కేంద్రంలోఆర్టీసీ బస్సులో కండక్టర్ పై ప్రయాణికులు దాడి చేసారు. భూపాలపల్లి నుండి హనుమకొండ కు బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ బస్సు అంబేద్కర్ సెంటర్ లో ప్రయాణికుల కోసం ఆగింది. ఈ నేపథ్యంలో ఫుట్ బోర్డులో నిబడవద్దు అని కండక్టర్ అక్షయ్ ప్రయాణికులకు తెలపడంతో
కండక్టర్ తో కొంతమంది ప్రయాణికులు వాగ్వాదానికి దిగారు. గొడవ కాస్త పెద్దది కావడంతో కండక్టర్ పై నలుగురు ప్రయాణికులు దాడి చేసార. దాంతో కండక్టర్ కంటి సమీపంలో స్వల్ప గాయం అయింది. వెంటనే బస్సు డ్రైవర్ ఆర్టీసీ బస్సును ప్రయాణికులతో పోలీస్ స్టేషన్ కు తరలించి దాడి చేసిన వ్యక్తుల పై ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త దారుణ హత్య

**జయభేరి, సూర్యాపేట:**

నూతనకల్ (మం) లింగంపల్లిలో దారుణ హత్య జరిగింది. సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల ముప్పేట దాడికి దిగారు. కర్రలు, రాళ్లతో 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులపై విచక్షణారహితంగా దాడి చేసారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. దాడిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తోపాటు 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన నేపథ్యంలో పోలీసులు గ్రామంలో మోహరించారు.

# పర్యావరణ రహితంగా పోలింగ్ కేంద్రాలు సిద్ధం

- **పచ్చని మొక్కలు, పూలతో అలంకరించిన అధికారులు**

**జయభేరి, యాదగిరిగుట్ట:**




ఆలేరు నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే ఆలేరు, ఆత్మకూరు,బొమ్మలరామారం, రాజాపేట,తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలాల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలేరు మండలం శారాజిపేట, ఆత్మకూరు మండలం సర్వేపల్లి,బొమ్మల రామారం మండలం పక్కిరుగూడెం, రాజాపేట మండలం నర్సాపూర్, యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రం ఎంట్రెన్స్ లో పూలు,బయట నుండి బూత్ వరకు పచ్చని మొక్కలు , కొబ్బరి మట్టలతో అలంకరణ ఏర్పాటు చేశారు. వృద్ధులకి, దివ్యాంగులకు వీల్ ఛైర్ సౌకర్యం కల్పించడం, చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేయడం,లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్ కి బదులుగా అరటి ఆకులు, ఎండు విస్తరాకులను వినియోగించనున్నారు. గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రంలో భాగంగా బుధవారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు పరిశీలించారు. పోలింగ్ సమయానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఉదయం ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వచ్చే ఓటర్లకి పూల మొక్కలతో స్వాగతం పలకాలని సూచించారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ గణేష్ నాయక్, పంచాయతీ సెక్రటరీ రోజా, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ డాక్టర్ రచ్చ యాదగిరి కన్నుమూత

**జయభేరి, యాదగిరిగుట్ట :**



గ్రామీణ వైద్యుడిగా తన అపార అనుభవంతో ఐదు దశాబ్దాల పాటు వైద్య చికిత్సలు అందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ రచ్చయాదిగిరి (80) బుధవారం కన్నుమూశారు. ఆయనకు ఒక కుమార్తె,ఇద్దరు కుమారులు ,పెద్ద కుమారుడు రచ్చ సురేష్ తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ వాస్తు నిపుణులుగా ఉన్నారు. రెండవ కుమారుడు రచ్చ శ్రీనివాస్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఉన్నారు. ఈ ప్రాంత బిజెపి బలోపేతానికి ఆయనతో పాటు ఆయన కుటుంబం పేరెన్నిక గన్నది. ఆయన మృతి పట్ల అఖిల భారత పద్మశాలి అన్న సత్రం, స్థానిక పద్మశాలి సంఘం, యాదగిరిగుట్ట మండల టాస్కా సంఘంతో పాటు అన్ని వర్గాల ప్రజలు, పలు సంఘాలు,బిజెపి పార్టీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. శోకార్తులైన ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది.

**పద్మశాలి సంఘం నివాళి**

అఖిలభారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు,కార్యనిర్వాహక అధ్యక్షులు దీకొండ జోగయ్య, ప్రధాన కార్యదర్శి చిక్క దేవదాసు,కోశాధికారి బడుగు మల్లేశం,
కార్యవర్గ సభ్యులు కోదూరి రాజు,గంజి సూర్య నారాయణ, స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్,కోశాధికారి మెరుగు మధు,ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎర్రగుంట్ల శేఖర్, ఉపాధ్యక్షులు మండల శీను, కార్యవర్గ సభ్యులు డాక్టర్. యాదగిరి మృతి తీరని లోటు అంటూ నివాళులర్పించారు. పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరి గుట్టలో పద్మశాలి అన్న సత్రం వ్యవస్థాపకులలో రచ్చ యాదగిరి ప్రముఖుల్లో ప్రధాన భూమిక పోషిచారు.

**టాస్కా సంతాపం**


యాదగిరిగుట్ట మండల వయోవృద్ధుల సంఘం (టాస్కా) ఆధ్వర్యంలో నాయకులు ముదుంబై జయమోహన్ చార్యులు, పులుగం చక్రపాణి, రాగి సహదేవ్, నూకల సుధాకర్ రెడ్డి, గుండ్లపల్లి మల్లేష్ తదితరులు డాక్టర్ రచ్చ యాదగిరి మృతికి సంతాపం వ్యక్తం చేశారు. బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు,అభిమానులు అదే విధంగా పలువురు స్థానిక వైద్యులు ఆయన పార్థివ దేహంపై పుష్పగుచ్చాలుంచి నివాళులు అర్పించారు. గురువారం డాక్టర్ రచ్చ యాదగిరి అంత్యక్రియలు జరుపనున్నారు.



## వెంకీ, త్రివిక్రమ్ ఆదర్శ కుటుంబం

తన సినిమా టైటిల్స్ విషయంలో అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. తెలుగుదనాన్ని ప్రతిబింబిస్తూ కుటుంబ ప్రేక్షకులు మెచ్చే టైటిల్స్‌కు ప్రాధాన్యతనిస్తారు. ముఖ్యంగా 'అ' అక్షరంతో మొదలయ్యే టైటిల్స్ ఆయనకు సెంటిమెంట్. తాజాగా ఆ సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ వెంకటేష్‌తో తాను రూపొందిస్తున్న చిత్రానికి 'ఆదర్శకుటుంబం హౌస్ నెం: 47' అనే టైటిల్‌ను పెట్టారు త్రివిక్రమ్. ఈ చిత్రానికి ట్యాగ్‌లైన్‌గా 'ఏకే47' అని పెట్టడం ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేస్తున్నది. బుధవారం హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్‌ను మొదలుపెడుతూ టైటిల్‌ను ప్రకటించారు. వెంకటేష్ నటిస్తున్న 77వ చిత్రమిది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, వినోదం కలబోసిన కథాంశమిదని, త్రివిక్రమ్ తనదైన శైలి హాస్యంతో తెరకెక్కించబోతున్నారని మేకర్స్ తెలిపారు. వెంకటేష్ నటించిన 'నువ్వు నాకు నచ్చావు' 'మల్లీశ్వరి' చిత్రాలకు త్రివిక్రమ్ సంభాషణలను అందించారు. ఈ రెండు చిత్రాలు ప్రేక్షకుల్ని అలరించాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబోలో రూపొందుతున్న తాజా సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురాబోతున్నది.

## భాగ్యనగరంలో పెద్ది జోరు



రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా రిలీజ్ డేట్‌ను మార్చి 27గా ఎపుడో ఫిక్స్ చేశారు. అయితే.. ఈ సినిమాకు పోస్ట్ ప్రొడక్షన్, విజువల్ ఎఫెక్ట్స్‌కి తగిన సమయం అవసరమట. అందుకే.. సాధ్యమైనంత త్వరగా షూటింగ్ పార్ట్‌ని ముగించేయాలని దర్శకుడు బుచ్చిబాబు సానా భావిస్తున్నారు. నేటి నుంచి హైదరాబాద్‌లో ఈ సినిమా కొత్త షెడ్యూల్‌ను షురూ చేశారు. ఓ ప్రముఖ స్టూడియోలో కొన్ని కీలక సన్నివేశాలు, అలాగే కోఠి అసుపత్రి పరిసరాల్లో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తారట. ఈ షూట్ ముగించిన వెంటనే టీమ్ ఢిల్లీకి పయనం కానున్నట్టు తెలిసింది. అక్కడ ఈ నెల 18 నుంచి దాదాపు నాలుగు రోజుల పాటు ఓ చిన్న షెడ్యూల్‌ని ప్లాన్ చేశారట. కథలోని కొన్ని రియలిస్టిక్ సన్నివేశాలను, మాంటేజ్ షాట్స్‌ని అక్కడ తీస్తారట. ఈ షెడ్యూల్ పూర్తయితే సినిమా షూటింగ్ 90శాతం పూర్తయినట్టేనని చిత్రబృందం చెబుతున్నది. ఇక మిగిలేది మూడు ప్రధానమైన ఘట్టాలేనట. వాటిలో ఒకటి క్లైమాక్స్ ఎపిసోడ్ కాగా, రెండోది ఫ్యాన్స్‌కి గూస్‌బంప్స్ తెప్పించే కుస్తీ సీక్వెన్స్ అట. ఇక మూడోది ఓ స్పెషల్ ఐటమ్ సాంగ్. ఈ మూడూ పూర్తయితే సినిమా షూటింగ్ మొత్తం పూర్తయినట్టేనని మేకర్స్ చెబుతున్నారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు కెమెరా: ఆర్.రత్నవేలు, సంగీతం: ఎ.ఆర్.రెహమాన్, నిర్మాతలు: వెంకటసతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా, నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్.

## విరామం లేని ప్రయాణం




బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా హాలీవుడ్‌లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ప్రపంచనటిగా గుర్తింపు తెచ్చుకున్నది. ప్రస్తుతం టాలీవుడ్ ప్రతిష్టాత్మక పాన్ వరల్డ్ మూవీ 'రాజమౌళి వారణాసి'లో కథానాయికగా నటిస్తూ బిజీగా ఉన్న ప్రియాంక.. తాను అనుభవిస్తున్న ఈ స్టార్‌డమ్ వెనుక పడిన కష్టాన్ని తన తాజా ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నది. 'పరిశ్రమకి వచ్చిన కొత్తలో సినిమాలపై నాకేమాత్రం అవగాహన ఉండేది కాదు. 'మిస్ వరల్డ్' అవ్వడంతో అవకాశాలు మాత్రం వరుస కట్టేవి. అవి రావడమే అదృష్టంగా భావించేదాన్ని. దాంతో వచ్చిన ప్రతి సినిమాకూ సంతకం చేసేదాన్ని. అస్సలు విరామం ఉండేది కాదు. ఈ క్రమంలో పుట్టినరోజులు మిస్ అయ్యాను. పండుగలు, పబ్బాల సంగతి సరేసరి. కుటుంబంతో ప్రశాంతంగా గడిపిన సందర్భాలు వేళ్లతో లెక్క పెట్టుకోవచ్చు. చివరకు మరణశయ్యపై ఉన్న నా తండ్రిని చివరి చూపు కూడా చూసుకోలేకపోయాను. ఇలా ఎన్నో త్యాగాలు చేయాల్సొచ్చింది. ఆ త్యాగాలకు ప్రతిఫలం ఇప్పుడు అనుభవిస్తున్నా. ఈ స్థానం నా 20ఏండ్ల త్యాగానికి దేవుడిచ్చిన బహుమతి.' అని చెప్పుకొచ్చారు ప్రియాంక చోప్రా.

## లేడీ మాఫియా డాన్ పాత్రలో..



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్ తెలుగులో తొలిసారి వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నట్లు తెలిసింది. 'విశాఖ' పేరుతో తెరకెక్కిస్తున్న ఈ సిరీస్‌కు సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. హిందీలో సుస్మితాసేన్ నటించిన 'ఆర్య' వెబ్‌సిరీస్‌కు రీమేక్ ఇదని అంటున్నారు. ఇందులో కాజల్ అగర్వాల్ మాఫియా డాన్ పాత్రను పోషిస్తున్నట్లు తెలిసింది. నగరంలో ఓ మాఫియా డాన్ ప్రత్యర్థుల చేతిలో హత్యకు గురవుతాడు. వారిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఆయన భార్య మాఫియా డాన్‌గా అవతారమెత్తుతుంది. ఈ నేపథ్యంలో చోటుచేసుకునే సంఘటనల నేపథ్యంలో సాగే కథాంశమిది. తెలుగులో కాజల్ అగర్వాల్ నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్ ఇదే కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది 'కన్నప్ప' చిత్రంలో అతిథి పాత్రలో మెరిసింది కాజల్ అగర్వాల్. ప్రస్తుతం ఈ భామ హిందీలో 'రామాయణ' సిరీస్ చిత్రాలతో పాటు 'ది ఇండియన్ స్టోరీ' అనే చిత్రంలో నటిస్తున్నది.

## చల్లగాలి కావాలంటే చందమామను తీసుకొస్తాడే..



అగ్ర కథానాయకుడు రవితేజ ప్రధాన పాత్ర పోషిస్తున్న వినోదాత్మక కుటుంబకథాచిత్రం 'భర్తమహాశయులకు విజ్ఞప్తి'. అషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథానాయికలు. కిశోర్ తిరుమల దర్శకుడు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా చిత్రం విడుదల కానున్నది. ఈ సందర్భంగా ప్రచారం వేగవంతం చేశారు. ఇప్పటికే తొలి పాట 'బెల్లా బెల్లా..' ప్రేక్షకులను ఆకట్టుకున్నదని చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తున్నది. ఈ క్రమంలో బుధవారం రెండో పాటను విడుదల చేశారు.

'చల్లగాలి కావాలంటే చందమామను తీసుకొస్తాడే.. సన్నజాజీ కావాలంటే సంత మొత్తం మోసుకొస్తాడే.. అడిగింది అందిస్తాడే.. అంతకు మించింది తెచ్చిస్తాడే.. కోరింది తీరుస్తాడే.. వేరే కోరిక నాకింక లేకుండా చేస్తాడే.. అద్దం ముందు నిలబడి.. అబద్ధం చెప్పలేనే.. నా అద్దం అంటే నువ్వేమరీ.. ఆ నిజం దాచలేనే..' అంటూ చంద్రబోస్ రాసిన అద్భుతమైన సాహిత్యాన్ని భీమ్స్ సిసిరోలియో స్వరపరచగా, శ్రేయా ఘోషల్, కపిల్ కపిలన్ కలిసి ఆలపించారు. శ్రావ్యమైన రాగంతో, ఆహ్లాదకరమైన చిత్రణతో ఈ పాట సాగింది. పాటకు తగినట్టుగా రవితేజ, డింపుల్ హయాతి అందంగా అభినయించారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: ప్రసాద్ మూరెళ్ల.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**